



సంక్రాంతి సంచిక
22-12-62
35నపై




దేశ రక్షణకు ప్రజలలో ఉత్సాహం

చైనా దురాక్రమణను రూపుమాపి మాతృదేశ స్వాతంత్ర్యాన్ని భద్రపరచేందుకు సైనిక సిబ్బందిలో చేరటానికి యువకులంతా సన్నద్ధులైనారు. ఢిల్లీ ఎర్రకోటలోని రిక్రూటింగు ఆఫీసు ముందరి దృశ్యం ప్రక్కన చూడవచ్చు.






కేంద్ర రేడియో, సమాచారశాఖ మంత్రి డా॥ బెజవాడ గోపాలరెడ్డి ఆకాశవాణి బెంగుళూర్ కేంద్రాన్ని సందర్శించినప్పుడు అక్కడి సలహాసంఘ సభ్యులు, రచయితలూ, ఇతర ప్రముఖులతో ముచ్చటించుచున్న దృశ్యం



ఇండియా-జర్మనీలమధ్య మద్రాస్‌లో జరిగిన అటల పోటీలో పరుగు పందెం





శ్రీరంగం గోపాలరత్నం సప్తపది — ఎమ్. బాలమురళీకృష్ణ తిరుప్పావై
(విజయవాడ, హైదరాబాద్ కేంద్రాలనుండి ఉదయం కార్యక్రమంలో ప్రసారిత)

వాణి
ప్రతినెలా 7, 22-వ తేదీలలో వెలువడును.

విడిప్రతి వెల 25 నయాపైసలు.
సంవత్సర చందా రూ. 5-40 నయాపైసలు.
సంవత్సరమునకు తక్కువ చందా
అంగీకరింపబడదు

ఇతర వివరములకు :
ఎడిటర్, 'వాణి'
ఆలిండియా రేడియో, మద్రాస్-4.



ALL INDIA RADIO

సంపుటము XIV] వాణి 22—12—1962 [సంచిక 15

ప్రజాస్వామ్య రక్షణకు :

చైనాతో పోరు తప్పనిసరి

ఎమ్. చలపతిరావు
[ఎడిటర్ : 'నేషనల్ హెరల్డ్' లక్నో]

1940-వ సంవత్సరపు వేసవి మధ్యలో అద్దె—కౌవులు పద్ధతిపై అమెరికా చేసిన సహాయానికి చర్చిల్ హృదయపూర్వకమైన కృతజ్ఞత తెలుపుతూ ఏ జాతి చరిత్రలోనైనా అది అత్యంత ఔదార్యమైన సంఘటనన్నారు. భారతదేశము ఈనాడు అనేకదేశాల ఔదార్యాన్ని చూరగొంటున్నది


శ్రీ హారిమన్ నాయకత్వాన ఢిల్లీ వచ్చిన అమెరికన్ ప్రతినిధివర్గానికి, శ్రీ శాండిస్ నాయకత్వాన ఢిల్లీవచ్చిన బ్రిటిషు ప్రతినిధివర్గానికి, బ్రిటను అతి విషమ పరిస్థితిలోవున్నప్పుడు శ్రీ హారీ హాప్కిన్సు లండన్‌లో యివ్వబడినటువంటి ఉద్వేగపూరితమైన స్వాగతము యివ్వబడింది. ఈ రెండు ప్రతినిధివర్గాలు తమ కార్యకలాపాలను పూర్తిచేశాయి.

ఆయుధ సహాయంవల్ల భారతదేశ విధానం మారదు

భారతదేశ వాస్తవిక అవసరాలను తెలుసుకోడానికి వచ్చిన ప్రతినిధివర్గాలవి. ప్రస్తుత పరిస్థితికి సంబంధించిన అన్ని అంశాలనూ వారు చర్చించారు. ఉండాంతర వేధుల వినియోగం, విమానదాడుల ప్రసక్తి ఆ చర్చలలో రానేలేదు. అమెరికా, బ్రిటనులు అంగీకార లేఖలను పరస్పరం అందచేసుకున్నట్లే బ్రిటను భారతదేశాలు కూడా ఆయుధ సహాయము గురించి అట్టి లేఖలు అందచేసుకున్నాయి ఈ ఆయుధ సహాయము, ఉచితముగా ఎట్టి షరతులులేకుండా జరుగుతున్నది. భారతదేశంయొక్క విధానంగాని, ప్రయోజనాలుగాని అందువల్ల మారవు. తన యిష్టమొచ్చినంతవరకూ లేక వుపయోగం వున్నంతవరకూ తటస్థంగా వుండడానికి భారతదేశానికి ఎట్టి అడ్డంకిలేదు. రాజకీయ షరతులూలేవు. ఆర్థిక బాధ్యతలూలేవు. అద్దె కవులు పద్ధతిపై యీ సహాయం జరుగుతున్నది.

అవసరమైన ఆయుధాలు

సైనిక ప్రవీణులమధ్య అత్యున్నత స్థాయిలో సంభాషణలు సాగాయి: అమెరికా ప్రతినిధివర్గానికి చెందిన జనరలు పాల్ ఆడమ్స్ ఇటలీ, కొరియాలలో యుద్ధరంగానుభవం వున్నందున భారత సైనికుల యుద్ధశక్తి తెలుసు. ఆయన భారత సైనికులను ప్రశంసించారు. బ్రిటిషు సైనిక ప్రధాని జనరల్ హల్ కు వివిధ రకాల ప్రదేశాలు తెలుసు. లడక్, ఈశాన్య సరిహద్దు ప్రాంతంలోనే యుద్ధం యొక్క స్వభావం ఈ సైనిక ప్రవీణులు తెలుసుకున్నారు. భారతదేశం నిర్వహించవలసిన యుద్ధానికి ఏ రకమైన ఆయుధాలు కావాలో వారు అర్థం చేసుకున్నారు. అత్యున్నత పర్వత ప్రాంతంలోనూ దట్టమైన అడవులలోనూ, రోడ్లుయితరరాకపోక సౌకర్యాలు లేని ప్రాంతంలో సాగేయుద్ధంఅది. మన



ముఖచిత్రం : సంక్రాంతి
చిత్రకారుడు: వెల్లటూరి పూర్ణానందశర్మ

సైనికులకు విమానాలద్వారా సరుకులు సరఫరా చేసే వసతి వున్నది త్వరలోనే గెరిల్లా యుద్ధం ప్రారంభించవచ్చు యుద్ధ పోరాట శక్తిలో భారత సైనికులు ప్రపంచంలోని ఏ దేశ సైనికులకూ తీసిపోరు. వారికి అవసరమైన ఆయుధాలు యివ్వాలి. వారు తమ కర్తవ్యాన్ని నిర్వహిస్తారు.

సైనిక కలాపాల నిర్వహణ బాధ్యత భారతదేశానిదే ఎప్పుడు ఏ విధంగా పోరాడవలసిందీ భారతదేశమే నిర్ణయించుకోవాలి. ఈ స్వేచ్ఛ యెల్లకాలం పరిమితంగా వుండకపోవచ్చు. యుద్ధ విస్తరణ, యుద్ధ స్వభావం చైనామీద ఆధారపడి ఉన్నాయి. విస్తరించిన యుద్ధకలాపంలో వ్యూహం, ఎత్తులు మనకు లభించే ఆయుధాలపైనా లేక మనం వుత్పత్తి చేసే ఆయుధాలపైనా, మనం కోరే, స్వీకరించే సలహాపైనా ఆధారపడి వుంటాయి.

ఆయుధ సహాయాన్ని భారతదేశం దుర్వినియోగం చేయదు

అది మొదటిదశ. మిత్రుల మధ్య సంప్రదింపులు, సమన్వయాలవంటి చిక్కుసమస్యలున్నాయి. బ్రిటను, అమెరికాలు భారతదేశ రక్షణ విషయంలోనే గాక ఈ ప్రాంతపు రక్షణపట్ల కూడా ఆసక్తి కలిగివున్నాయి. భారతదేశం స్వీకరించిన ఆయుధ సహాయం నిర్దిష్టలక్ష్యంకోసమే వుపయోగిస్తుందిగాని దుర్వినియోగం చేయదన్న నమ్మకంవున్నది. దానిని బాగానే వినియోగిస్తుంది. దానిని వుపయోగించే బాధ్యత భారతదేశానిదే.

భారతదేశం స్వయంగా ఆయుధాలను కూడా వుత్పత్తిచేయవలసి వున్నది. దేశంలోని ప్రయోగ కేంద్రాలను పరిశ్రమలను బాగా వుపయోగించుకోవాలి. ఉత్తరోత్తరా తనకు అవసరమైన ఆయుధాలన్నింటినీ తానే ఉత్పత్తి చేసుకోవాలి.

పాకిస్తాన్ వైఖరి

బ్రిటను అమెరికాలు స్వయంగా పరిస్థితిని చూచి ఒక నిర్ణయానికి వచ్చాయి. భారతదేశానికి చేసిన ఆయుధ సహాయం దుర్వినియోగం చేయదన్న నిర్ణయానికి ఆ దేశాలు రెండూ వస్తే పాకిస్తాన్ ఫిర్యాదుచేసే అవకాశమున్నది ఈ ప్రాంతపు రక్షణకు భారత పాకిస్తాన్‌లమధ్య సహకారం అవసరం చైనానుంచి రక్షణకు అది మరీ ముఖ్యం. బ్రిటన్ అమెరికాలు భారతదేశానికి సహాయం చేసే స్వేచ్ఛను వుంచుకుంటూ ఇండియా పాకిస్తాన్‌లమధ్య సన్నిహితత్వంకోసం ప్రయత్నం చేశాయి భారతదేశం ఎల్లప్పుడూ అందుకు సిద్ధమే. ఆ రెండు దేశాలు పాకిస్తాన్‌ను కూడా అందుకు అంగీకరింపచేసినట్లు కన్పిస్తుంది.

అపరిష్కృతంగా వున్న వివాదాంశాలను పరిష్కరించుకోడానికి కొత్త ప్రయత్నం జరగాలని భారత ప్రధానమంత్రి, పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌లమధ్య కుదిరిన ఒప్పందం హర్షదాయకమైనది ఇండియా, పాకిస్తాన్‌లు రెండు అందుకు హర్షామోదాలు తెలియచేశాయి. భారతదేశానికి పశ్చిమ రాజ్యాలు ఆయుధ సహాయం సాకుగా అయూబ్‌ఖాన్‌ను విమర్శించిన పాకిస్తాన్ నాయకులకు కుంటిసాకే మిగిలింది పాకిస్తాన్‌యొక్క విదేశాంగ విధానం భారతదేశ మిత్రత్వ ప్రాతిపదికపై రూపొందాలి

సామరస్యంతోకూడిన దృక్పథం

కాశ్మీర్ విషయంలో ఎట్టి ప్రతిపాదనలు వచ్చేది చెప్పడం కష్టం. జనవాక్య సేకరణ సంగతి ఎత్తడానికే వీలులేదు పాకిస్తాన్ కారణం లో షరతులను పాటించక పోవడంవల్ల దానికి కాలదోషం పట్టింది స్వేచ్ఛగానూ న్యాయంగానూ జనవాక్య సేకరణ జరిగే అవకాశమే లేదు భారతదేశం యొక్క విపత్కర పరిస్థితిని పాకిస్తాన్ అవకాశంగా వినియోగించుకోవడానికి వీలులేదు. స్థిరపడిపోయిన వాటిని కదిలించడానికి వీలులేదు. నిర్ణయాలు అలవంతాన రద్దుదానికి అంతకంటె వీలులేదు. పాకిస్తాన్ మతం పేరిట విజ్ఞప్తులు చేస్తుంది. ఇండియా పాకిస్తాన్ మధ్య ఒప్పందం కుదరడం కష్టమే అయినా సహృదయ సామరస్యసాధనా దృక్పథం సుసాధ్యమే.

నిర్యుద్ధ ప్రకటనకోసం భారతదేశం వెల్లడించిన కోర్కె యిప్పటికీ అలాగే వున్నది. అట్టి ఒప్పందం తాలూకు బాధ్యతలను పాకిస్తాన్ అంగీకరించినట్లయితే కాశ్మీర్ సమస్య పరిష్కారం బాధ పెట్టదు స్నేహపూర్వక వాతావరణంలో యధాతథ ఒడంబడికపై తాత్కాలిక ఒప్పందం సాధ్యం కావచ్చు.

తటస్థ విధానము

ఆఫ్రికా, ఆసియాలలోని తటస్థ రాజ్యాలకు నాయకత్వ నిర్వహణలో భారతదేశం యింతకంటె ఎక్కువ నిరాశచెందడానికి తగిన కారణమున్నది. తటస్థ విధానానికి భారతదేశమే మార్గదర్శి దానికి ఒక రూపమిచ్చి

(తరువాయి 47-వ పేజీలో)

సంక్రాంతి పాటలు

దేవులపల్లి వెంకటకృష్ణశాస్త్రి

సంకురాత్రి పండుగ పుష్యమాసంలో వస్తుంది. అంటే జనవరి నెలలో, అత్తవారింటికెళ్ళిన ఆడపడుచులు ఈ పండుక్కి పుట్టింటికొస్తారు. కొత్త అల్లుళ్ళు అత్తారింటికి వెడతారు. ఆడపడుచులూ అల్లుళ్ళూ పిల్లామేకతో వస్తారంటే, ఇల్లూవాకిలీ ఎంత ఉల్లాసంగానైనా కళ్ళుతెరుచుకొని ఎదురుచూస్తాయి. ముంగిట్లోముందుగా నెల్లాళ్ళనుంచీ ముగ్గులు పెడుతారు, గోడలకు సున్నపుపూతలూ, గుమ్మాలకు కుంకుమబొట్లతో పసుపులూ పచ్చని తోరణాలూనూ, మరి పండుగకువచ్చే వారెంత గొప్పవారు ?

ఏటంత వెళ్ళిన్న ఇసుకసన్నంపు
ఏరుదాటి వచ్చింది ఎవరాడపడుచు?
పచ్చన్ని కుచ్చుల పల్లకీయెక్కి
బిలగంతోవచ్చింది ఎవరాడపడుచు?

తెల్లనికుచ్చుల పల్లకీ యెక్కి
తేజముతోవచ్చింది యెవరాడపడుచు
నల్లనికుచ్చుల పల్లకీయెక్కి
నవ్వుతూవచ్చింది యెవరాడపడుచు
ఎర్రనికుచ్చుల పల్లకీయెక్కి
ఎగసెగసివచ్చింది యెవరాడపడుచు ?

వహవ్వా ! శలీ ! ఎన్నిరకాలాడపడుచులు !

ఈలోగానే ఇంట్లో పెళ్ళిగాని చిన్నపిల్లలు, రాబోయే అక్కల్నీ వదినల్నీ తలచుకొని ఉవ్విళ్ళూరుతూ వుంటారు. ముంగిట ముగ్గులలో గొబ్బిళ్లు పెడతారు చాల ప్రొద్దున్నే.

ఈ చిన్నతల్లులు గొబ్బిపూజలు చేస్తూ ఏపాటలు పాడుతారో తెలుసునా ? వీళ్ల దొంగలు, వీళ్ళకళ్ళకేసి చూస్తే వీళ్ళకోరికలూ, వీళ్ళసంగతులూ, అన్నీ తెలిసిపోతాయి. వినండి వీళ్ళధోరణి—

సుబ్బీ గొబ్బెమ్మా సుఖాణ్ణివ్వారే
తామర పువ్వంటి తమ్ముణ్ణివ్వారే
చామంతి పువ్వంటీ చెల్లెల్నివ్వారే

అని మొదలెడతారు. ఇంతలో అమ్మ లోపటికి వెళ్ళడం చూచి గొబ్బెమ్మతో అసలుకోరిక చెప్పుకోడం ప్రారంభిస్తారు.

మొగలీ పువ్వంటి మొగణ్ణివ్వారే
గుమ్మడి పూవంటి కొడుకునివ్వారే—

అని ప్రక్కనిలబడ్డ చిన్నతమ్ముడూ, పిన్నాలే అన్నట్లు కిలకిలనవ్వి—"బంతీ పువ్వంటి బావానివ్వారే" అని గంతులేస్తాడు. అమ్మాయి సిగ్గుపడుతుంది. ఈ గొబ్బిపాటలు ఎన్నయినా ఉన్నాయి.

గొబ్బిళ్ళు తట్టుదాము రారె
గోపగోపికలము కూడి
గోపాలకృష్ణు జేరి
గోవుమీద గోవులమూ....
కొలని దోపరికి గొబ్బిళ్ళో యదు
కుల స్వామికి గొబ్బిళ్ళో....
గొబ్బియళ్ళో చిక్కుడు పూసింది
చిన్ని కాసిందీ....
గొబ్బియళ్ళో సఖియా వినరే
కృష్ణుని చరితము వినావే—వంటివి ఎన్నో

సంక్రాంతి పండుగలో పల్లెటూళ్ళని చూడాలి. వీధంతా ముగ్గులూ, వీటితో కొత్తబట్టలూ, పిండివంటలూ, అల్లుళ్ళ రుసరుసలూ, ఆడపడుచుల గుసగుసలూ, వాడలో గంగిరెద్దుల మేళాలూ, సాతానుల కీర్తనలూ, మేళతాళాలూ, కోడిపుంజుల గొర్రెపొట్టేళ్ళ పోట్లాటలూ—చెప్పానుకాదూ మరేపండుగకీ ఇంత వైభవం లేదు.



సంక్రాంతి ముగ్గు

చిత్రకారుడు : పరిశిష్ట అచ్యుతరావు

ఇండియాలోని రేడియో కేంద్రములు

షార్టువేవ్ ప్రసారాలు

ఉత్తర ప్రాంతము

		మీటర్లు	కిలోసై
ఢిల్లీ-ఎ	ఉదయం 7-45	89·15	3365
	ఉదయం 8 నుండి 9 వరకు	60·48	4960
	ఉదయం 9-15 తర్వాత	48·47	6190
	మధ్యాహ్నం 1-30 వరకు	48·47	6190
	సాయంకాలం	89·15	3365
ఢిల్లీ-బి	మధ్యాహ్నం 1-30 వరకు	48·47	6190
	సాయంకాలం 6-45 నుండి రాత్రి 8 వరకు	89·15	3365
లక్నో	ఉదయం 7-45 వరకు	93·60	3205
	ఉ॥ 8 నుండి 9 వరకు	61·48	4880
	ఉ॥ 9-15 తర్వాత	48 62	6170
	మధ్యాహ్నం	48·62	6170
	సాయంకాలం	93·60	3205
సిమ్లా	ఉదయం	49·83	6020
	సాయంకాలం	93·09	3223
భోపాల్	ఉదయం	90·50	3315
	మధ్యాహ్నం	50 08	5990
	సాయంకాలం	90 50	3315
రాంచీ	ఉదయం*	61·86	4850
	మధ్యాహ్నం*	49·46	6065
	సాయంకాలం	91·80	3268

పశ్చిమ ప్రాంతము

		మీటర్లు	కిలోసై
బొంబాయి-ఎ	ఉదయం 10-00 తర్వాత	41·44	7240
బొంబాయి-బి	ఉదయం 7-45 వరకు	91 05	3295
	ఉ॥ 8 తర్వాత	61·98	4840
	మ॥ 12 నుండి 2-30 వరకు 4 నుండి 5-00 వరకు	41·44	7240
	సాయంకాలం	61·98	4840

దక్షిణ ప్రాంతము

		మీటర్లు	కిలోసై
మద్రాస్-ఎ	ఉదయం 7 నుండి 7-15 వరకు	60·98	4920
	మ॥ 1-50 నుండి 2-00 వరకు	41·90	7160
	సా॥ 7 నుండి 7-15 వరకు	60·98	4920
	రా॥ 9-30 నుండి 10-30 వరకు		
మద్రాస్-బి	ఉ॥ 6-45 నుండి 7-00 వరకు 7-15 నుండి 8-15 వరకు	60·98	4920
	మ॥ 12 నుండి 1-50 వరకు 2 నుండి 2-45 వరకు	49·90	7160
	సా॥ 5-30 నుండి 7 వరకు 7-15 నుండి రా॥ 9-30 వరకు	60·98	4920
హైదరాబాద్-బి	ఉదయం 7-45 వరకు	89·42	3355
	ఉ॥ 8 నుండి 9-30 వరకు	60·12	4990
	9-45 తర్వాత	42·02	7140
	మధ్యాహ్నం	42 02	7140
	సాయంకాలం	60·12	4990

తూర్పు ప్రాంతము

		మీటర్లు	కిలోసై
కలకత్తా-బి	ఉదయం	49·92	6010
	మధ్యాహ్నం 3-15 వరకు	41·61	7210
	మ॥ 3-30 తర్వాత	49·92	6010
	సా॥ 6-10 వరకు	49·92	6010
	సా॥ 6-30 తర్వాత	90·77	3305
గౌహతి-ఎ	ఉదయం 7-15 వరకు	88·89	3375
	ఉ॥ 7-30 తర్వాత	50·25	5970
	మధ్యాహ్నం	50·25	5970
	సాయంకాలం	88·89	3375
గౌహతి-బి	ఉదయం 8-45 వరకు	62·83	4775
	ఉ॥ 9-00 తర్వాత	48·94	6130
	మధ్యాహ్నం 3-15 వరకు	48·94	6130
	మ॥ 3-30 తర్వాత	92·74	3235
	సాయంకాలం	92·74	3235
కర్స్యాంగ్	ఉదయం	61·29	4895
	మధ్యాహ్నం 4-45 వరకు	49·18	6100
	సాయంకాలం 5 తర్వాత	8942	3355

రేడియో కాశ్మీర్

		మీటర్లు	కిలోసై
శ్రీనగర్-బి	ఉదయం	91·36	3277
	మధ్యాహ్నం	61·73	4860
	సాయంకాలం	91·56	3277
జమ్మూ	ఉదయం	89·69	3345
	మధ్యాహ్నం	60·61	4950
	సాయంకాలం	89·69	3345

* ప్రత్యేక సందర్భములలో

ఎదురుచూడని అదృష్టం (2)

(సీరియల్ నవల)

కె. రామలక్ష్మి

విపరీతం అయిన యీ రైలు ప్రమాదంలో పడిపెట్టెలదాకా పట్టాలు తప్పి పడిపోయాయి, నామరూపాలు లేని యీ కర్రగుట్టలా రైలుపెట్టెలు అగుపించింది. రెండువందల మంది దాకా ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయినట్టూ యింకా ఎందరో దెబ్బతిన్నట్టూ అంచనాలు వేస్తున్నారు. ప్రాణం పోయాక ప్రతి జీవీ ఒక అంకే గదా. తీవ్రగాయాలయినవారి హాహాకారాలూ, ఏడుపులూ మూల్గులూ ఆ చీకటి రాత్రిలో నాలుగు మూలలా ఆవరించుకు పోయాయి. తెల్లవారడం ప్రారంభమయేసరికి—ప్రక్కనే ఉన్న విశాలమైన మైదానంలో గుడారాలువేశారు ఒకప్రక్కనే గాడిపొయ్యిలువేసి డేగిసాలలో వేడివేడి పాలూ మొదలైనవి వేస్తున్నారు. నర్సులూ, వాలంటీర్లూ, డాక్టర్లూ ఒకే హడావిడిగా తిరుగుతున్నారు. ప్రాణం పోయినవారినుంచి కొనప్రాణంతో కొట్టుమిట్టాడుతున్న ప్రాణి మిన్న పేర్చి. రైల్వే కూలీలూ, స్వచ్ఛంద సేవకులూ ఎందరో గుట్టలుగా పడివున్న శరీరాలనుంచి ప్రాణమున్నవారిని వేరు చేస్తున్నారు. ఇనుప కమ్ముల మధ్యనుంచీ, కర్రదూలాల అడుగులనుంచీ శరీరాలని తీసేవాళ్ళు తీస్తూనే వున్నారు. ఒకరి నొకరు హెచ్చరించుకుంటూ, ఉత్సాహంతో తమ కర్తవ్యం వినా యింకోటి లెక్క చేయని యీ స్వచ్ఛంద సేవకుల ఆదరానికి దెబ్బలుతిన్నవారూ కొనప్రాణంతో వున్నవాళ్ళూ మూగగా కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

ఇనుమడించిన ఉత్సాహంతో స్వచ్ఛంద సేవకులు పనిచేస్తూన్నా ప్రకృతిమాత్రం యీ విపరీతంమీద చిన్నచూపే చూస్తోంది. రాత్రిపూట చిన్న తుంపరగా మొదలుపెట్టిన జల్లు, తెల్లవారేసరికి బాగా జోరుగా రాసాగాయి. ఆ చిరుచీకట్లలో వచ్చి రాని వెల్తురులో రైలు లాంతరులూ గొడుగులూ కదులుతూ మెదలుతూ గమ్మత్తుగా వున్నాయి.

కదల్చవద్దున్న ధైర్యంవున్న వారిని వేన్‌లో ఎక్కించి దగ్గరనే వున్న పెద్ద పట్నంలోని ఉన్నత ఆస్పత్రికి అర్జెంటుగా పంపేస్తున్నారు. చిన్నచిన్న దెబ్బలుతగిలినవారికి తగిన చికిత్సచేసి సదుపాయాలు సమకూర్చి, ప్రయాణం కొనసాగించే ఏర్పాట్లుచేసి పెడుతున్నారు చికిత్సా శస్త్ర చికిత్సా అవసరం అయినవాళ్ళకి టెంట్లలోనే ఆపరేషన్లు చేస్తూ వసతుల ఏర్పాట్లు చేస్తున్నారు.

ఒక్కరాత్రిలో జరిగిన యీ ఘోరంవల్ల కొన్ని సంవత్సరాలదాకా కోలుకోలేని ధననష్టం ప్రాణనష్టం కల్గింది. ప్రమాదానికి కారణం ఏమిటి? అంటూ జిజ్ఞాసువులు వూహాగానాలు ప్రారంభించారు యీ రైలుకి ముందుగా యింకో రైలు రావలసి వుందనీ, ఆ రైలు చాలా విలువైన మందుపదార్థాలనీ, ఆహార పదార్థాలనీ తేవలసి వుందనీ, దానిని కొల్లగొట్టాలన్న యోచనతో యీ పట్టాలు తప్పించడం జరిగిందని చెప్పుకున్నారు— అక్కడగల జీవ జనం ఇదిగో పులి అంటే అదిగో తోక అనే తత్వం గల జనంలో కొందరు అసలు రైలు ప్రమాదం జరిగీ జరగడంతోనే దూరంగా చెట్ల గుబురులమధ్య వల ఆయుధాలు ధరించిన మనుషులను చూశామనీ. వారే బహుశా దీనికి కారకులనీ. వారి అంచనాలను తప్పించి రావలసిన రైలుకు బదులుగా యీ రైలు రావడంవల్లనే ఇంత జననష్టం జరిగిందనీ, చెప్పుకున్నారు ఎవరి స్వార్థం యీ ప్రమాదానికి కారణం అయినా, దానివల్ల జరిగిన నష్టం ఎవరూ పూరించలేరు.... ఇటువంటి ప్రమాదంలో చిక్కుకున్న గీతకి జీవితం తృటి ప్రాణంకదా, అనిపించింది.

తెలివివచ్చి చూసేసరికి తనొక మంచంమీద వున్నట్టు గ్రహించుకుంది గీత, ఇక్కడికి ఎలావచ్చాను? అంటూ లేచి కూర్చోబోయింది కాని లేవలేకపోయింది. ఒక నర్సు గబగబ దగ్గిరకి వచ్చింది లేవకమ్మా. అప్పుడే లేవకూడదు. ఏం కావాలి ...అంటూ ఎంతో ఆదరంతో అడిగింది. రాత్రి ఏం జరిగింది సిస్టర్? నన్నెవరిక్కడికి తీసుకువచ్చారు. నాతోటి ప్రయాణీకులు నా ఫ్రెండ్సు ఏమయ్యారు? అంటూ ఆగకుండా ప్రశ్నలు ప్రారంభించింది.

చిన్న నవ్వు నవ్వుతూ నర్సు చెప్పింది. ఎందుకమ్మా అంత హడావిడి రెండు రోజుల్లో అన్నీ తెలుస్తాయి అంతదాకా ఓపికపట్టాలిమరి. నువ్వు చాలా అదృష్టవంతురాలివమ్మా. కర్ర ప్రోగులనున్న శరీరాలమధ్య నువ్వు [illegible] కొట్టుమిట్టాడుతున్న కారుణ్యామూర్తిలా ప్రాణంగా పట్టుకున్నారు డాక్టర్ రిచర్డు. అక్కడి నీకు మైదానానికి మందిచ్చి యిక్కడికి చేర్చారు ఇంకో వారం రోజుల్లో మీ ఆయన వచ్చి నిన్ను తీసుకు వెళతారు చివరిమాట విని పిడుగుపాటుకిలా ఉలిక్కిపడింది గీత మా ఆయనా? అంది తన చెవులని తానే నమ్మలేనట్టు. అవునమ్మా. యీ యడ్రసూ అదే దొరికింది. ఉత్తరం రాశారు చాలా నెమ్మదిగా అంది నర్సు ఆ అమాయకురాలి నెమ్మదికి నవ్వుకుంది గీత. నవ్వుతో రెండు క్షణాల పాటు మాట పెగిలిరాలేదు.

ఏమిటా నవ్వు అసలే నువ్వు ఎక్సైటు అవకూడదు తెలుసా? "గట్టిగా అంది నర్సు అయ్యో!" సిస్టర్, నాకింకా పెళ్ళికాలేదు అలాంటప్పుడు మీరు మా ఆయనకి ఉత్తరం రాయడం ఏమిటి? మా నాన్నగారికి రాయాలిగాని...."మళ్ళీ నవ్వడం ప్రారంభించింది గీత. అమ్మాయ్ అంటూ గదమాయించి చూసింది నర్సు కాని గీత యీ ప్రపంచంలో లేదు. ఏదో హిస్టీరిక్‌గా నవ్వేస్తోంది. అసలా నవ్వుకి కంట్రోల్‌లేదు. ఆ ధోరణి చూసి భయపడిపోయింది నర్సు. త్వరగావెళ్ళి డాక్టర్ని పిలు

చూసవచ్చింది. ఆ నవ్వులోనే మైకం వచ్చి పడిపోయింది గీత.

నర్సు అసలేం జరిగింది? డాక్టర్ రిచర్డు అడిగాడు నర్సు జరిగిన సంభాషణ విపులంగా చెప్పింది. నువ్వు మాట్లాడకుండా ఊరుకుని వుండవలసింది నర్సు. ఆమె మెదడుకి కనుక దెబ్బతగిలింది. గట్టి దెబ్బ కాదనుకో. అందుకే సరి ప్రమాదం గట్టిదెబ్బ తగిలివుంటే పూర్తిగా స్వవిషయాలు మరిచిపోయి వుండును కాని అలా జరగలేదు. బ్రెయిన్‌కి దెబ్బతగిలితే మనుష్యుల ప్రవర్తన ఎలా మారుతుందో వూహించికూడా చెప్పలేం. నిద్రకి మందిచ్చి పడుకోనీ. ఇక యీమెతో స్వంతవిషయాలేం డిస్కస్ చెయ్యకు.... అని చిన్న లెక్చర్ యిచ్చి వెళ్లిపోయాడు డాక్టరు.

ఎదురు చూడని యీ సంఘటనకి దిమ్మెత్తిపోయింది నర్సు గీత కదలగానే నిద్రకి మందిచ్చి వెళ్లిపోయింది. నాలుగైదురోజులు గడిచేసరికి గీత బాగా కోలుకుంది. ఇంకెందుకు యిక్కడ వుండడం అనిపించి డాక్టర్ని అడిగింది యింటికి పంపించమని. అందుకే వెయిట్ చేస్తున్నామని అడుగు చెప్పారు డాక్టరు. ఏ ఒక్కరూ వివరంగా తనతో మాట్లాడ్డంలేదని గ్రహించుకుంది గీత. ఎందుచేత అన్నది మటుకు ఓపట్టాన తెల్చుకోలేకపోయింది. తనంతట తనే బయలుదేరి వెళ్లిపోతే. అమ్మయ్యో. ఒక్కతే రైలు ఎక్కడమే. ఆ తలపునకే గుండె బేజారెత్తింది గీతకి.

ఇంకో నాలుగురోజులు గడిచాయి. మెల్లిగా అక్కడి మొబైల్ ఆస్పత్రి కాశీకి సాగింది. ప్రమాదం జరిగిన చోట దొరికిన సామానంతా గుట్టలుగా పోసిపెట్టారు ఎవరైనా తమ సామాన్లు గుర్తుపట్టి తీసుకోవచ్చునని చెప్పారు. ఒకరోజున గీత కూడ వెళ్లి తన పెట్టెకోసం బెడ్డింగు కోసం వెదికింది కాని అక్కడేం కనబడలేదు. ఒకపక్క ప్రమాదంలో చిక్కుకుని ప్రాణాలుపోయి బాధపడేవారు. యింకోపక్క ఏం దొరుకుతుంది? అంటూ తారెట్లాడుతూ పెను ఉక్కనేవారూ వుండనేవుంటారు. అలాగే ఎంతో సామాను పోయింది. చనిపోయినవారి సామాను గుర్తు దొరికితే వారివారి యిళ్ళకి పంపించివేశారు. గీతకి తన సామానుగాని మనోహరిదికాని ఏం కనబడలేదు. ఎవరేనా దొంగిలించిన వాటితో యిదీ పోయివుంటాయి అనుకుంది గీత.... ఎవరోవచ్చి తీసుకువెళ్ళడానికి యీ ఎదురుచూడ్డం అన్న నిస్పృహతో గడపసాగింది.

* * * *

విశాలమైన భవంతి. దానికంతకే ఒక్క రామేశమే అధిపతి. నౌకర్లు వున్నారు. కాని గంటకొట్టి పిలిస్తే గాని దాని మర్యాద వారిది ఒకనాటి సాయంత్రం యింటికి తిరిగివచ్చేసరికి మనోహరి లేదు. నౌకర్లకేం తెలియదు. చెప్పకూడా వెళ్ళతే దన్నారు. మనోహరిగదిలో చూశారు. ఆమె పెట్టెగట్రా పట్టుకునే వెళ్లిపోయింది. తనేం లోటు చేశాడని యిలా చేసింది? కాలేజీలో చదువుకునే రోజులనుంచి అభిమానించాడు మనోహరిని. ఉన్నది ఒక్క తల్లి. ఆ తల్లికూడా మనోహరి యింటికి వచ్చిన సంవత్సరమే చనిపోయింది. ఆ యింట్లో మనోహరి స్వేచ్ఛకికాని ఐశ్వర్యానికిగాని, సౌఖ్యానికిగాని లోటు లేదే. అలాంటిది మనోహరి ఎందుకిలా చేసింది- అనుకున్నాడు రామేశం. యాధాలాపంగానే యింట్లో పెట్టెలూ అవీ వెదికాడు. చిల్లర నగలన్నీ యింట్లోనే వున్నాయి. కాని అమూల్యమైన నగలు కొన్ని కనబడలేదు. పెళ్ళికి తను తొడిగిన వజ్రపుటుంగరం—వజ్రాలు పొదిగిన లాకెట్టు యింకో నెక్లెస్ లేవు. ఏమయిపోయాయి? అంత సుకుమారి, సుందరి అమాయకురాలుగా తోచే మనోహరి వీటిని అపహరించుకుని పోయిందా? అవి తనకే కదా యిస్తే? తన సొమ్ము తను దొంగిలించడం ఏమిటి? మనోహరిలో యింతటి సంకుచితత్వం వుందని గ్రహించలేకపోయాడు రామేశం. కాని కొన్ని సంఘటనలు జ్ఞాపకం రావడంతో అతని అనుమానం దృఢపడింది. మనోహరికోసం వచ్చే స్నేహితులని జ్ఞాపకం చేసుకున్నాడు, ఎందుకిలాంటి తక్కువ తరహా మనుషులతో మసలుతుంది అనుకునేవాడు. వారితో ఏదో గంటలతరబడి మంతనాలాడేది. ఓసారి తోటవాడు....ఏదో గూడుపుఠాణీ చేస్తున్నారని చెప్పాడని వాణ్ణి పనిలోంచి తొలగించేదాకా వూరుకోలేదు మనోహరి....

మనోహరి వెళ్ళిపోయినట్టు,యిలా చాలా విలువగల నగలు మాయం అయినట్టు సి.ఐ.డి. వారికి రిపోర్టు యిచ్చాడు రామేశం. ఈ సంగతి బయటపడితే తన పరువుకాస్తా గాలిలో కలుస్తుందని. అలాగే రహస్య పరిశోధన జరపడానికి నిశ్చయించాడు.

మనోహరి వెళ్ళిపోయి పదిరోజులు పూర్తికాలేదు. ఎదురుచూడని ఒక వూరునుంచి రైల్వేవారు రాసిన వుత్తరం చూసుకొని అదిరిపడ్డాడు. రామేశం. ఉత్తరం చాలా క్లుప్తంగా వుంది. "మీ భార్య మనోహరి యిక్కడ జరిగిన రైలు ప్రమాదంలో చిక్కుకున్నారని చెప్పడానికి విచారిస్తున్నాము. అదృష్టవశాత్తూ ఆమె చిన్న దెబ్బలతో తప్పించుకున్నారు. మీరు వచ్చి డాక్టర్ని కలుసుకుని ఆమెను తీసుకువెళ్ళడానికి ప్రయత్నము చెయ్యండి." అంతే ఉత్తరం. మనోహరి ఆ రైల్లో ఎక్కడికి వెళుతూంది? ఇప్పుడు నేను వెడితే నాతో వస్తుందా? అన్న సందిగ్ధంలో పడిపోయాడు. అసలు తన పోలీసు రిపోర్టు సంగతి పైకి పొక్కనివ్వద్దని మనోహరిని తీసుకురావడానికే నిశ్చయించుకున్నాడు. అన్ని సంసిద్ధం చేసుకుని కారులో బయలుదేరాడు రామేశం. ఉదయాన్నే బయలుదేరాడు. పన్నెండయేసరికి మొబైల్ ఆస్పత్రి ప్రాంతాలకి వెళ్ళిపోవచ్చునని అంచనా వేసుకున్నాడు. గుప్‌చిప్‌గా మనోహరిని తీసుకువచ్చేసి తరవాత అసలు విషయాలు ఆరా తీయాలని నిశ్చయించుకున్నాడు. మనోహరి ఏమంటుందో? ఎలా వుందో? వూహించుకుంటూ కారు వేగం హెచ్చించి ప్రయాణం సాగించాడు రామేశం.

అనుకొన్నకంటె త్వరగానే వెళ్ళగల్గాడు రామేశం. అక్కడ ఎంత పెద్ద ప్రమాదం జరిగిందో చూడగానే గ్రహించకలిగాడు. ఇప్పటికీ ఆ ప్రాంతంమీద గ్రద్దలు గుంపులు గుంపులుగా ఎగురుతున్నాయి. ఎంత పరిశుభ్రం చేసినా దుర్గంధం వ్యాపించే వుంది. అక్కడ చేతులకీ, కాళ్ళకీ కట్లు కట్టుకుని ఆత్రంగా కావలసిన వాళ్ళ రాకకోసం ఎదురుచూస్తూ ఎందరో పడివున్నారు. దృశ్యం చూసే

పరికి కళ పీరు తిరిగింది రామేశానికి. మనోహరికూడా పిల్లతో లేదుకదా అని భయంవేసింది.

తిన్నగా కారు తీసుకువెళ్ళి ఆస్పత్రి ప్రక్కగా ఆపాడు. ఓసారి ఒళ్ళు విరుచుకుని తలుపుతెరిచి బయటపడ్డాడు. తిన్నగా నడిచి ముందు కనిపించిన ఫ్లాట్‌లోకి జొరపడ్డాడు. దైవికాత్తూ అది డాక్టర్ రిచర్డ్ వుంటున్నది.

తనను తాను పరిచయం చేసుకున్నాడు రామేశం. చాలా ఆప్యాయంగా చేయిచాపి షేక్‌హాండ్ యిచ్చారు డాక్టరు. మిస్టర్ రామేశం, ముందుగానే అసలు విషయానికి వద్దాము. ఇక్కడ వున్న ఆమె మనోహరి. ఆమె సామానంతా కూడా దొరికింది. జాగ్రత్త చేశాం. కాని ఆమె మటుకు "నేను గీతని నాకు పెళ్ళి కాలేదు" అంటూంది. ఇందులో మీతప్పేం లేదు రామేశంగారూ. వ్యక్తి ఇడెంటిటీ—ఎలాగ పైవాళ్ళు నిర్ణయించగలుగుతారో, అలాగే మేమూ చేశాము. అందుకే మీకు ఉత్తరం వ్రాశాము. ఆమె మెదడుకి చిన్న దెబ్బ తగిలింది. మాటిమాటికి హిస్టీరిక్‌గా నవ్వడమో, ఏడ్వడమో చేసి పడిపోతూంది. మీకీ విషయాలన్నీ చెప్పవలసిన బాధ్యత నాది. ముందే మీకు తెలిపిస్తుంటే పరికం గారు వదరు. అవునా? సామానంతా కారులో పెట్టిస్తాను. మీరు వెళ్ళి ఆమెను కలుసుకోండి ...అంటూ నర్సుని పిల్చి దారి చూపమన్నాడు. షాకుతిన్నవాడి స్థితిలోపడ్డాడు రామేశం. ఈమె నా భార్య కాకుంటే మరెవరు? మనోహరి చిరునామాలో యీమె ఎందుకు దొరికింది? అంతా అయోమయంగా తోచింది రామేశానికి. గుండెలదాకా మునిగాక చలేమిటి? ఇంతదాకా వచ్చాక వెనక తీయడం దేనికి? సావకాశంగా యీ పజిల్ పరిచేయాలని అనుకున్నాడు.

నర్సు తీసుకువెళ్ళి యింకో రూమ్‌లో వదలిపెట్టింది రామేశాన్ని. అప్పటిదాకా ఆలోచిస్తూ నడిచివచ్చిన రామేశం హఠాత్తుగా తలఎత్తి చూశాడు. సన్నగా నాజూకుగా వున్న అమ్మాయి మంచంమీద కూర్చుని వుంది. కళ్ళు రెప్పవేయకుండా రామేశాన్నే చూస్తోంది గీత. ఇతన్నా తన భర్త అంటున్నారు—అనుకుంది. ఆ ఆలోచనకే నవ్వువచ్చింది. నమస్తే. కూర్చోండి అంది. మారుమాట లేకుండా కూర్చున్నాడు రామేశం.

"మిమ్మల్ని చూస్తేనే తెలుస్తుంది మీరు అనవసరంగా శ్రమపడి యింతదూరం వచ్చినందుకు చింతిస్తున్నారని. కాని నే చెప్తే యిక్కడివాళ్ళు నమ్మలేరు" గుక్కతిప్పుకోకుండా అనేసి ఆగింది గీత. రామేశం తీక్షణంగా చూస్తూనే ఆలోచిస్తున్నాడు.

దీనిలో ఎక్కడో మోసంవుంది. అది అంతుచిక్కేదాకా యీ అమ్మాయిని అదుపులో వుంచాలి అనుకున్నాడు.

"ఎవరు కోరబడితే ఏం—మీరు నా వెంట రండి. నా యింట్లో విశ్రాంతి తీసుకుందురుగాని."

"ఒక పెళ్ళికాని పిల్లని రమ్మనడానికి మీకెలా నోరువచ్చింది?.... మీరూ మోసం చెయ్యాలని చూస్తున్నారా?" ఆవేశంతో అరిచింది గీత.

"దీంట్లో మోసం ఏమీలేదు. జరిగిందేదో నా వల్ల జరిగింది. దానికి మిమ్మల్ని బాధ్యులని చెయ్యను. కాని యిక్కడకంటె యింటిదగ్గిర ప్రశాంత వాతావరణంలో ఆలోచించుకుందాం. నాతో రావడానికి మీ కెందుకు అభ్యంతరం? నేను మర్యాదస్థుణ్ణి. యింట్లో నౌకర్లు వున్నారు. మీ కెలాంటి అపార్థం రాదని హామీ యిస్తున్నానుగా...." సన్నగా నవ్వుతూ అడిగాడు రామేశం. అతని హామీకి గీతకూడా నవ్వకుండా వుండలేకపోయింది.

"వస్తాను. కాని మీరు నాకేదో పిచ్చి అనీ, అన్నీ మరిచిపోయి అపస్మారకంలో మాటాడుతున్నానని, తూ....తూ....అనవచ్చా? నా మాటలన్నీ తోసేయకూడదు" అంది గీత.

అలాగే కాలమే గాయాలని జ్ఞాపకాలని మటుమాయం చేస్తుంది కదూ? నెమ్మదిమీద అన్నీ ఆలోచించుకోవచ్చు. మీరు లేవండి, వెళదాం" అంటూ లేచాడు రామేశం.

తన భార్య కాదని తెలిసీ ఎందుకు తనని తీసుకువెళుతున్నాడు? మనిషి చూడబోతే ఎంతో గౌరవనీయుడుగా తోస్తున్నాడే. దీనిలో గుట్టు ఓ పట్టాన అర్థం కాలేదు గీతకి. అర్థంలేని సాహసిక యాత్రకి దిగుతున్నట్టు అనిపించింది కూడా.

రామేశం గీతని చూడగానే అనుకున్నాడు ఇంత ఇంగితజ్ఞానం లేని అమాయకత్వం ఎక్కడా చూడలేదని. ఎవరి పిల్లో. ఈ యిరుకులో ఎలా చిక్కుకుందో? ఈ అమ్మాయిని అనువారికి అప్పగించే బాధ్యత ఎవరూ తనమీద పెట్టకపోయినా, తనమీద తనే పెట్టుకున్నాడు. ఆమె ముఖంలో అపరిచితంగా ఉన్న అమాయకత రామేశాన్ని ఆకర్షించింది. జీవితంలో ఎప్పటికీ ఆమెని చూసిన తొలిక్షణం మరిచిపోలేను......అనుకున్నాడు. హృదయపు లోతులలో ఎక్కడో తియ్యని సంగీతం బయలుదేరినట్టయింది రామేశానికి.

తిరుగు ప్రయాణానికి కారు సిద్ధం చేశాడు రామేశం. సామానంతా డిక్కీలో పెట్టారు పనివాళ్ళు. డాక్టర్ రిచర్డ్ ఆప్యాయంగా గీత చేయి తన చేతిలోకి తీసుకుని—"గుడ్ లక్ మై డియర్" అంటూ దీవించాడు. "టేక్ కేర్ ఆవ్ హర్" అంటూ రామేశాన్ని హెచ్చరించాడు. కారు మేఘాలమీద సాగినట్లు సాగిపోయింది. ముందు సీటులో రామేశం పక్కన కూర్చున్న గీత సీటుకి వారపడి ప్రశాంతంగా కునుకుతీయ సాగింది.

[సశేషం]



—చిత్రకారుడు: వి.హెచ్. ఎస్. కృష్ణారావు

ఇంజనీర్లూ, సాంకేతిక నిపుణులూ-దేశరక్షణ

డాక్టర్ కె. ఎల్. రావు, ఎమ్. పి.

మన దేశపు ఉత్తర సరిహద్దుల్లో, హిమాలయ పర్వత శ్రేణిలో, యింత కాలం చైనా ఒక తోడేలు మోస్తరు సంచరిస్తూ వచ్చింది. అది మేకతోలు కప్పుకుని తిరుగుతూంటే మనం అట్టే పట్టించుకోలేదు. ఇప్పుడు దాని నిజస్వరూపం బయటపడింది. అది గోముఖ వ్యాఘ్రమని గ్రహించాం, దాన్ని తరిమివేయటానికి దేశం యావత్తూ సమైక్యమై కృతనిశ్చయంతో వుంది. ఈ ప్రయత్నం జయప్రదంగా కొనసాగాలంటే యిటు పౌరులకీ అటు యుద్ధరంగంలోని మన సైన్యాలకీ కావలసిన అవసరాలను తీర్చటంకోసం, విధిగా మన శక్తి సామర్థ్యాలను సమీకరించుకుని సాధన సంపత్తినికూడ గట్టుకుని కష్టపడి కృషిచేయాలి

ఆహారోత్పత్తిని

ఇటు పౌరులకీ అటు సైనికులకీ కావలసిన ఆహారపదార్థాలను ఉత్పత్తి చేయటమే ప్రథమ కర్తవ్యం ఈ రీత్యా పైదేశాలనుంచి ఆహార పదార్థాలను దిగుమతి చేసుకోవటం మానుకోవాలి. అవిధంగా పొదుపు చేసుకున్న డబ్బుతో ఆ నౌకలమీద యుద్ధసామగ్రి తెప్పించుకోటానికి వీలవుతుంది. సామాన్యంగా పైదేశాల నుంచి ఆహారపదార్థాలను దిగుమతి చేసుకునే గ్రేట్ బ్రిటన్ లోకూడా 1939 నుంచి 1944 వరకూ జరిగిన రెండో ప్రపంచ యుద్ధసమయంలో దేశంలోనే ఆహారోత్పత్తి ఎక్కువ చేయవలసిన అవసరాన్ని గుర్తించారు. యుద్ధరంగంలో పోరాడే సైనికుల మోస్తరుగానే పొలాల్లో పని చేసే కర్షకులనుకూడా గుర్తించారు. పూలతోటలూ పార్కులూ బహిరంగ స్థలాలూ వీటిని అన్నింటిని వ్యవసాయ క్షేత్రాలకింద మార్చివేశారు. పొలాల్లో పనిచేసే యీ కర్షకులకు కూడా సైనికులమోస్తరుగానే రేషన్లలో వెన్న, పాలు మొదలైన పోషక పదార్థాలను ఎక్కువగా ఇస్తూవుండే వారు. అదనంగా 60 లక్షల ఎకరాల భూమిని సాగులోకితెచ్చి ఆహారోత్పత్తిని నూటికి 70 పాళ్లు పెంచారు. బ్రిటన్ లోకంటె మనదేశంలో ఆహారోత్పత్తిని ఎక్కువ చేయటానికి ఎక్కువ సౌకర్యాలూ సదుపాయాలూ వున్నాయి. ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనే రెండువందల ఎనభైలక్షల ఎకరాల భూమి సాగవుతోంది. అయితే ఇందులో 32 లక్షల ఎకరాల భూమికి చెరువులూ నూతులద్వారానూ మరో 32 లక్షల ఎకరాల భూమికి కాలువల ద్వారానూ నీరు సప్లయిఅవుతోంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం త్వరలో పూర్తయితే, ఎంతో సువిశాల ప్రాంతాన్ని సాగుబడికిందకి తెచ్చి ఆహారోత్పత్తిని ఎన్నోరెట్లు పెంచగలం. మొదటి దశలోనే దీని వల్ల 20 లక్షల ఎకరాలభూమి సాగవుతుంది. 10 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి అవుతాయి. యీ ప్రాజెక్టు నిర్మాణం త్వరలో పూర్తి కావాలంటే పౌరుల సహకారం ఎంతేనా కావాలి. మరో మూడేళ్లలో డాం పని పూర్తవుతుంది. కాలువలు తవ్వటానికి మరికొంతకాలం పడుతుంది. కాబట్టి పౌరులు యీ కాలువలు తవ్వడానికి భూములను యిచ్చి నీటివారా సేద్యయోగ్యమయ్యే భూముల్లో చిన్న కాలువలు తవ్వే ప్రయత్నానికి తోడ్పడి సహకరిస్తే కృష్ణానది జలాలను సాధ్యమైనంత త్వరలో సద్వినియోగానికి మళ్లించ గలుగుతాం.

ప్రస్తుతం సాగులోవున్న కృష్ణా డెల్టాప్రాంతంలోని భూముల్లో రెండు పంటలు పండించవచ్చు. మైసూరు లోని తుంగభద్ర రిజర్వాయర్ నుంచీ లక్కవల్లి రిజర్వాయర్ నుంచీ మరి కొద్ది మాసాల్లో నాగార్జునసాగర్ ప్రాజెక్టునుంచీ సేద్యానికి కావలసిన నీరు సరఫరా అవుతుంది. కనుక వ్యవసాయదారులు కష్టపడి పనిచేసి రెండుపంటలు పండిస్తే ఆహారోత్పత్తిని ఇతోధికంగా ఎక్కువచేయ వచ్చు. ఇదేవిధంగా గోదావరి జిల్లాల్లోకూడా రైతులు జనవరి మొదటి వారంలోనే విత్తనాలు చల్లటంద్వారానూ, వృధాగా పోతున్న నీటిని రెండో పంటకోసం మళ్లించటానికి పోలేటిగడ్డపైన 10 అడుగుల ఎత్తున చిన్న డాం ఒకటి నిర్మించటానికి ఇంజనీర్లు కృషిచేసి పాటుపడటం ద్వారానూ, అదనంగా మరో 3 లక్షల ఎకరాల భూమిలో రెండుపంటలు పండించటానికి వీలవుతుంది దేశంలో చిన్న తరహా సేద్యపునీటి పథకాలను అమలుజరపటానికి ఎన్నో అవకాశాలు వున్నాయి. వీటిని మనం సద్వినియోగం చేసుకుని సరిగా నిర్వహించగలిగినట్లయితే మన దేశపు అవసరాలకు మించి ఆహారధాన్యాలను మనం ఉత్పత్తిచేయగలం. విశేష లాభదాయకంగా వుంటూ శీఘ్రగతిని ఫలితాలను యిచ్చే సేద్యపునీటి ప్రాజెక్టులను పరిశీలించి వాటిని అమలుజరిపే బాధ్యత ఇంజనీర్లపై వుంది. వీటికి సూత్రధారులు వారే. కనుక యీ గురుతర కర్తవ్యాన్ని నిర్వహించి దేశరక్షణకి ఇంజనీర్లు ఇతోధికంగా తోడ్పడాలి.

చైనా ఇంజనీర్లూ-మన ఇంజనీర్లు

ఏ దృష్ట్యా చూసినా మనదేశం చైనాకన్నా ఎన్నోరెట్లు మెరుగ్గా వుంది. చైనాలో జనసాంద్రత ఎక్కువ పంటభూములు తక్కువ. ఎకరంలో ఆరోవంతు భూమిగలవాడు. అక్కడ మోతుబరి. అందుచేత ఎక్కడ ఖాళీ ప్రాంతంవున్నా, ఆఖరికి రైలు మార్గాలకు యిరుప్రక్కలావున్న ఖాళీ ప్రాంతాల్లోకూడాన పంటలు పండిస్తారు. అక్కడ ఉత్పత్తిఅయిన ఆహారం వాళ్ళకే చాలదు. దీనికి భౌగోళిక కారణాలుకూడా వున్నాయి. హ్వా. యాంగ్ సెక్, పెరల్ నదులవల్ల సారవంతమైన భూములు ఎప్పుడూ దెబ్బతింటూవుంటాయి. చైనా దేశపు ఇంజనీర్లు వ్యవసాయ సంబంధమైన ప్రాజెక్టులు కట్టడంలో మన ఇంజనీర్లంత నిపుణులు కారు. సైనిక బలం ఎక్కువ చేసుకోవాలన్న సైనిక తత్వంతోనే వారు సర్వదా కృషి చేస్తారు. మన దేశంలో మోస్తరు అభివృద్ధి కార్యక్రమాలవల్ల వారి దృష్టి పోదు. మన సేద్యపు నీటి ప్రాజెక్టు ముందు చైనావారి ప్రాజెక్టులు దిగదుడుపు. మనకు యెంతో సాధన సంపత్తి ఉంది శక్తి సామర్థ్యాలు వున్నాయి. యీ రెంటినీ మనం మేళవించుకొని ఆహారోత్పత్తిని ఎక్కువచేసుకోవటానికి పాటుపడాలి. ఈ కృషిలో ఇంజనీర్లు వ్యవసాయదారులూ సహకరించి పని చేయాలి. దేశరక్షణకి సైనికులు ఎంతో దేశ సౌభాగ్యానికి తామూ అంతేనన్న భావంతో నమ్మకంతో పని చేయాలి.

గుండెకాయలాగా

మన సైనిక శక్తిని పెంపొందించుకోటానికికూడా, ఇంజనీర్లు కావాలి. సైనిక బలాన్ని పటిష్టం చేసుకోటానికి సిమెంటూ ఉక్కూ విద్యుచ్ఛక్తీ యితర ముడిపదార్థాలూ అవసరం. వీటి ఉత్పత్తి పరిశ్రమల బాధ్యత యింజనీర్లదే. సర్వతో ముఖాభివృద్ధి చెందిన పశ్చిమ రాజ్యాల్లో. ఇంజనీరు సాయశక్తులా కష్టపడి పనిచేసారు. అభివృద్ధిలో వెనకబడ్డ మనదేశం వంటి దేశంలో ఇంజనీర్లూ సాంకేతిక నిపుణులూ ఎంత కష్టపడి పనిచేయవలసి వుంటుందో వారే ఊహించుకోవాలి. దేశరక్షణకి ఆర్థిక వ్యవస్థకీ ఇంజనీర్లూ సాంకేతిక నిపుణులూ వెన్నెముక మోస్తరు


గానూ గుండెకాయ మోస్తరుగానూ పనిచేయాలి.

పూర్వపు యుద్ధాలకి నేటి యుద్ధాలకి ఎంతో వ్యత్యాసం వుంది. అదిలో విల్లు అమ్ములతోనూ తరువాత తుపాకులతోనూ యుద్ధాలు చేసేవారు. సాంకేతికపరిజ్ఞానం ఆధునికవిజ్ఞానం పెంపొందినకొద్దీ పెద్దపెద్ద ఫిరంగులనూ టాంకులనూ కనిపెట్టటం జరిగింది. రానురాను విమానదాడులు ప్రారంభమయ్యాయి. విజ్ఞానశాస్త్రం ఎంతగా అభివృద్ధిచెందిందంటే, అణ్వాయుధాలతో యుద్ధం జరిగేటంత వరకూ వచ్చింది. అంటే విల్లు అమ్ములతో ప్రారంభించి యీనాడు మానవుడు సర్వనాశనానికి దారితీసే మారణాయుధాలను అంటే అణువు బాంబులనూ హైడ్రోజన్ బాంబులనూ కనిపెట్టారు. ఈ పరిణామాలకు కారకులు ఎవరు? ఇంజనీర్లూ, సాంకేతిక నిపుణులూ. చైనా దురాక్రమణదారుని తరిమివేయడానికి మనకి కావలసిన ఆయుధసామగ్రిని సమకూర్చగలిగేవారు వీరే.

ఆధునిక ఆయుధాలు

మిత్రదేశాలైన అమెరికా ఇంగ్లండు దేశాలనుంచి మనం ఆయుధసామగ్రి తెప్పించుకోవచ్చు. అయితే అది ఒక పరిమితికి లోబడివుంటుంది కనుక దేశంలోనే వీటిని తయారుచేసుకోవాలి ప్రతికార్ఖానా ప్రతీ ఫాక్టరీ రాత్రింబగళ్లు పనిచేయాలి. మన ప్రధానమంత్రి చెప్పినట్లు ప్రతికార్ఖానా ప్రతీ ఫాక్టరీ ఒక రణరంగంగా మారాలి. అంగబలంకన్న ఆధునిక ఆయుధాలు అవసరం. అధిక సంఖ్యాకులైన చైనీయులను తరిమివేయటానికి మనం మన సైన్యాలకు ఆధునిక ఆయుధాలను సమకూర్చాలి సాంకేతిక విజ్ఞానంలో మనది పైచెయ్యి అనిపించుకోవాలి. ఇందుకు ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులూ దీక్షతో పనిచేయాలి.

అందుచేత చెప్పేదేమిటంటే శాంతి సమయంలోకన్న యుద్ధసమయంలోనే దేశరక్షణకి విజయలక్ష్మిని చేపట్టటానికి ఇంజనీర్లూ సాంకేతిక నిపుణుల సహకారం ఎంతేనా అవసరం. వీరికి నేడు ఒక అగ్నిపరీక్ష. రణరంగంలోని సైనికుల మోస్తరుగానే వీరుకూడా వారి పాత్రను నిర్వహించాలి. ఈ రెండూ జరిగిననాడు విజయం మనదే. అది తథ్యం.



సంక్రాంతి ప్రత్యేక కార్యక్రమాలు

మద్రాస్

జనవరి 13 ఆదివారం ఉ॥ 10-45 సంక్రాంతి సందడి
రూపకము
సంక్రాంతి పాటలు

" 14 సోమవారం ఉ॥ 8-30 పొంగల్
ప్రత్యేక కార్యక్రమము
పెవలై క్కాపై
రూపకము (తమిళం)

" " రా॥ 9-30 రామదాస్
నాటిక (తెలుగు)
రచన, నిర్వహణ:
కే. రామమూర్తి (నల్లరామమూర్తి)

విజయవాడ

జనవరి 12 శనివారం మ॥ 2-00 భోగి [illegible] బొమ్మలు
పిల్లల పండుగ కార్యక్రమం

జనవరి 13 ఆదివారం సా॥ 4-00 వైజయంతి
స్త్రీల ప్రత్యేక కార్యక్రమం
సంప్రదాయ కీర్తన
శ్యామసుందరి
సంక్రాంతి స్వాగతగీతం
పండుగ వేడుక
ప్రసంగము
పండుగ అల్లుళ్ళు
రూపకం
సంక్రాంతి పరంపర
స్కెచ్: కోడూరి కౌసల్యాదేవి
మంగళగీతి

జనవరి 14 సోమవారం సా॥ 4-00 నవరంగిణి స్త్రీలకు
సంగీత నృత్య కార్యక్రమము
(సి. నారాయణరెడ్డి, దాశరధి,
కాటూరి, పింగళి గార్ల జానపద
గేయాలతో కూర్చినది)
కూర్పు: "వత్స"
సంగీతం: వి. లక్ష్మి
ఎన్. గోపాలరత్నం
నృత్యం: భాగవతుల యజ్ఞనారాయణశర్మ
నృత్యనిర్వహణ: భాగవతుల సీతారామశర్మ
సమర్పణ: శ్యామసుందరి
ఇందు పాల్గొనువారు:
వోలేటి వెంకటేశ్వర్లు
ప్రయాగ నరసింహశాస్త్రి
భాగవతుల సీతారామశాస్త్రి
ఎస్.పి.వి. జగన్నాథాచార్యులు
వి. లక్ష్మి
శ్రీరంగం గోపాలరత్నం

జనవరి 15 మంగళవారం సా॥ 4-00 వనితావాణి
స్త్రీల కార్యక్రమము
చిన్నక్క నాటిక
(శరత్చంద్ర చటర్జీ బెంగాలీ నవల
నాధారంగా)
రేడియో అనుసరణ హిందీలో:
వాణీకుమార్
తెలుగుసేత: మద్దివట్ల సూరి
నిర్వహణ: శశి
పాల్గొనువారు:
హేమాంగిని (చిన్నక్క)—పి. శాంతకుమారి
కాదంబిని—ఎమ్. పుష్పేంద్రమణి
ఉద్ధవదాస్—వర్లమాని విశ్వనాథం
కేష్టు—జి. సుబ్రహ్మణ్యం
బిపిన్—వల్లం నరసింహారావు
నవీన్—ఎమ్. లింగమూర్తి
లలిత్—ఎస్. సుధాకర్
పాన్సు గోపాల్—ఎమ్. శాంతమ్మ
ప్రసన్న—సి. భానుమతి

హైదరాబాద్

జనవరి 12 శనివారం మ॥ 3-30 భోగిపాటలు
జనవరి 13 ఆదివారం మ॥ 1-00 సంక్రాంతి శోభ
స్త్రీల కదంబ కార్యక్రమము
మా సుబ్బమ్మవ్వ సంక్రాంతి పెత్తనం
ప్రసంగము
దేవులపల్లి వెంకటకృష్ణశాస్త్రి



విశ్వవిద్యాలయాలకు

జనవరి 8-వ తేదీ మంగళవారం రాత్రి 9-30 గంటలకు హైదరాబాద్-బి కేంద్రంనుంచి విశ్వవిద్యాలయాలకు ఈ క్రింది కార్యక్రమం (ఆంగ్లం) ఏర్పాటు చేయబడింది. ఆకార్యక్రమము విజయవాడ కేంద్రం రిలే చేస్తుంది.

Sanskrit Drama
The Prechristian age:
talk by
Prof. Pingali
Lakshmikantham

Excavations at
Elleswaram
talk by
Md. Abdul Waheed Khan

సంగీత తరంగ

[సంగీత కదంబ కార్యక్రమం]

ఈ క్రింది వారు పాల్గొన్న కార్యక్రమం ఆకాశవాణి బెంగుళూర్ కేంద్రం నుండి జనవరి 8 వ తేదీ మంగళవారం రాత్రి 9-30 గం. వినగలరు. ఈ కార్యక్రమమును 3-11-62 తేదీన బెంగుళూర్ టౌన్‌హాలులో రికార్డుచేయబడింది.

వయొలిన్ త్రయము:

వి. శ్రీకంఠ అయ్యర్

వి. వెంకట సుబ్బారావు

వి. నారాయణ అయ్యర్

సుబద్ధ సంగీత్.

సంగీతలక్ష్మి వెంకటేశన్

పార్వతి మహాదేవన్

పాపా చూడామణి

లలిత సంగీతగోష్ఠి:

ఎమ్. ఎస్. రత్న

వై. ఎస్. ఇందిర

ఏ. రాజమ్మా కేశవమూర్తి

కన్నడ గీతము:

పి. కాళింగరావు

మద్రాస్ షార్ట్‌వేవ్ ప్రసారాలు

ఉదయం 60.98 మీ (4920 కిలోసై)
మధ్యాహ్నం 49.30 మీ (6085 కిలోసై)
సాయంత్రం 60.98 మీ (4920 కిలోసై)

పైన ప్రకటించిన షార్ట్‌వేవ్ మీటర్లలో ఉదయం 7-00 నుండి 7-15 వరకు, మ॥ 1-50 నుండి 2-00 వరకు, సాయంత్రం 7-00 నుండి 7-15 వరకు, రాత్రి 9-30 నుండి 10-30 వరకు మద్రాస్(ఎ) కార్యక్రమాలు ప్రసారమౌతాయి.

సోమవారములు రాత్రి 9-15 గంటలనుండి, బుధవారములు రాత్రి 7-45 నుండి 9-30 వరకూ పై మీటర్లలో మద్రాస్ (ఎ) కార్యక్రమాలను వినవచ్చును. తక్కిన సమయాలలో పై షార్ట్‌వేవ్ మీటర్లలో మద్రాస్ (బి) కార్యక్రమాలు ప్రసారమౌతాయి.

విజయవాడ-బి

200 మీ (1500 కిలోసై)

వివిధభారతి (రిలే)

ఆదివారములు మినహా మిగతా రోజులలో

ప్రసారము I	ఉ॥	7-00 నుండి	9-00
„ II	మ॥	11-00 నుండి	12-00
„ III	„	2-00 నుండి	3-00 వరకు

ఆదివారములు ముఖ్యమైన పండుగ దినాలు

ప్రసారము I	ఉ॥	7-00 నుండి	9-00
„ II	„	10-15 నుండి	12-00
„ III	మ॥	2-00 నుండి	3-00 వరకు

[వివరాలు 52-వ పేజీలో]

బెంగుళూర్-బి

365.9 మీ (820 కిలోసై)

వివిధభారతి (రిలే)

ఆదివారములలో	ఇతర రోజులలో
ఉ॥ 7-00 నుండి 9-00	ఉ॥ 7-00 నుండి 9-00
10-15 నుండి 12-00	11-00 నుండి 12-00
మ॥ 2-00 నుండి 3-30	మ॥ 2-00 నుండి 3-00
4-30 నుండి 6-15	4-30 నుండి 6-15
సా॥ 6-30 నుండి 9-45వరకు	సా॥ 6-30 నుండి 9-45 వరకు

[వివరాలు 52-వ పేజీలో]

త్యాగరాజ ఆరాధనోత్సవము

శ్రీ త్యాగరాజస్వామి ఆరాధనోత్సవము—వారి 116-వ వర్ధంతి సంవత్సరంలో జనవరి 14, 15, 16 తేదీలలో తిరువయ్యార్‌లో జరుపబడును ఈ ఉత్సవ కార్యక్రమాన్ని ఆకాశవాణి తిరుచ్చి, మద్రాస్, బెంగుళూర్, విజయవాడ, హైదరాబాద్ కేంద్రములు ప్రకటించిన వేళలందు తిరువయ్యార్ నుండి రిలే చేస్తాయి.

ఈ సందర్భం పురస్కరించుకొని ఆకాశవాణి విజయవాడ కేంద్రంవారు 'త్యాగరాజ ఉత్సవం' శ్రీ ఎస్. వి. రాజశేఖరంచే వ్రాయబడిన సంగీత రూపకాన్ని జనవరి 13-వ తేదీ ఆదివారం రాత్రి 7-30 గంటలకు ప్రసారము చేయుదురు.

ప్రాంతీయ రక్షణ దళం

చైనా దురాక్రమణ తరువాత దేశ రక్షణ కార్యక్రమంలో సైనిక సిబ్బందితోబాటు, సామాన్య పౌరుల బాధ్యతలు మరీత ప్రాముఖ్యం పొందటంలో ఆశ్చర్యంలేదు. దేశ రక్షణలో రెండవ శ్రేణిగా పరిగణింపబడే ప్రాంతీయ రక్షణ దళాన్నిగురించి తెలుసుకోవలసిన విషయం ఎంతయినా వుంది. శ్రీ ఆర్. బర్తొలోమియోచే వ్రాయబడిన Second Line of Defence Territorial Army అను డాక్యుమెంటరీ చిత్రాన్ని అఖిలభారత రూపక కార్యక్రమములో జనవరి 1-వ తేదీన ఆకాశవాణి వివిధ కేంద్రాలూ ఢిల్లీనుండి రిలే చేస్తాయి.

దేశభక్తి గేయాలు

సుప్రసిద్ధ కళాస్రష్టల దేశభక్తి గేయాలు, ఉత్సాహోద్రేకాలుకల గాంధర్వంతో మిళితమైనవి, జాతీయతను ప్రబోధించేవాటిని ఆకాశవాణి ప్రసారం చేస్తుంది. ఈ కార్యక్రమం 1963 జనవరి 12-తేదీ శనివారం రాత్రి 9-30 గంటలకు వినండి.

మంగళవారం జనవరి 1

శక 1884 పుష్య 11

మద్రాస్-ఎ

ఉ॥ ప్రసారము I

416.7 మీ (720 కిలోసై)

6-45 మంగళగానం
6-50 తిరుప్పావైప్పాడల్‌గళ్
7-00 అరుళ్ వాక్కు: మత గ్రంథ పఠనం
7-05 వాద్యగోష్ఠి
7-10 నేటికార్యక్రమ వివరణ, వాతావరణసూచన (తమిళం)
7-15 తమిళమున వార్తలు
7-30* తెయిది కురిప్పుగళ్
7-35 వాద్యసంగీతం
7-45 రేడియో తెయిదిమలర్ వార్తావాహిని (తమిళము)
8-00 మధురగీతం†
8-15 ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II

416.7 మీ (720 కిలోసై)

1-00* కదంబం†
1-15 వాద్య గోష్ఠి
1-30 గానమంజరి†
1-40 హిందీలో వార్తలు
1-50 వాతావరణ సూచన, గీతమంజరి†
2-00 తమిళమున వార్తలు
2-10 ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము III

416.7 మీ (720 కిలోసై)

5-30* సంగీతోత్సవం మద్రాస్ నగరంలో జరిగిన సంగీత కచేరీలనుండి కొన్ని ఘట్టాలు
6-00 వాద్య సంగీతము
6-05 ప్రాంతీయ తెయిదిగళ్
6-20 గ్రామస్థులకు (తమిళం)
(7-00 నుండి 7-15 వరకు షార్ట్ వేవ్‌పైగూడా)
7-15 తమిళమున వార్తలు
7-30* సంగీతోత్సవము
9-00 సంగీతమాల†
9-15 రాహ్ చలతే చలతే రేడియో నాటకం: ఎ. రషీద్ చౌదరి
9-30 తిరుచ్చి వలె
9-50 సంగీతోత్సవం
11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

మద్రాస్-బి

ఉ॥ ప్రసారము I

211.3 మీ (1420 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై)

6-45 మద్రాస్ ఎ వలె
7-00 తెలుగులో వార్తలు**
7-15 సంగీత మంజరి†
7-30 మద్రాస్ ఎ వలె
8-00 ఆంగ్లమున వార్తలు
8-15 ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II

211.3 మీ 1420 కిలోసై)
49.30 మీ (6085 కిలోసై)

12-00* కార్మికుల కార్యక్రమం
12-30 ప్రసార సమాప్తి

ప్రసారము II (తరువాయి)

1-00 మద్రాస్ ఎ వలె
1-30 ఆంగ్లమున వార్తలు
1-40 గీతమంజరి†
1-50 తెలుగులో వార్తలు**
2-00 మధురగీతం†
2-10 ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము III

211.3 మీ (1420 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై)

5-30* పాశ్చాత్యసంగీతం
6-00 ఆంగ్లమున వార్తలు
6-05 మద్రాస్ ఎ వలె
6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు (ఆంగ్లం)
6-30 కార్యక్రమ వివరణ (తమిళం)
6-35 సంగీతోత్సవం
7-00 తెలుగులో వార్తలు**
7-15 గోటువాద్యం: నిలయవిద్వాంసులు
7-30 ప్రసంగము (తమిళము)
7-45 మద్రాస్ ఎ వలె
8-55 Topic for the day
9-00 ఆంగ్లమున వార్తలు
9-15 రూపకము (ఆంగ్లం)
9-30 అప్పిరుక్కుం ఇదువరై నాటిక (తమిళం) రచన: రవనవ్

బెంగుళూరు

491.8 మీ (610 కిలోసై)

ఉ॥ ప్రసారము I

6-30* సుప్రభాత కార్యక్రమ వివరణ
6-45 వార్తా వివరణె
6-50 భక్తిగీతాలు
7-05 రాష్ట్రసందవ
7-15 పార్వతి. తంగమ్మ
7-45 కన్నడమున వార్తలు
8-00 ఆంగ్లమున వార్తలు
8-15 శ్రోతువాణి
8-30* బజారు ధరలు
8-35 ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II

12-00* ఆర్. ప్రేమ: వీణ
12-30 వనితావిహార
1-10 కన్నడమున వార్తలు
1-20 మల్లికార్జునప్ప: వచనగాన
1-30 ఆంగ్లమున వార్తలు
1-40 హిందీలో వార్తలు
1-50 మల్లికార్జునప్ప: వచనగాన
2-00* వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము III

6-00 ఆంగ్లమున వార్తలు
6-05 ప్రాంతీయ వార్తలు వాతావరణసూచన (ఆంగ్లం)
6-10 మల్లికార్జునప్ప: వచనగాన
6-20 తాళవాద్యకచేరీ
6-35 ప్రదేశసమాచార
6-45 గ్రామస్థులకు
7-45 కన్నడమున వార్తలు
8-00 సాహిత్య సాంస్కృతిక కార్యక్రమము (తమిళము)
8-30 స్వీయకవిత (కన్నడం)
8-45 టీ. రుక్మిణి
8-55 Topic for the day
9-00 ఆంగ్లమున వార్తలు
9-15 ప్రసంగం (కన్నడము)
9-25 విరామ సంగీతం†
9-30 సింహావలోకన 1962 సం॥ కార్యక్రమములపై సమీక్ష సమర్పణ: జి. నీలకంఠరావు
10-35* వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

తిరుచ్చి

319.1 మీ (940 కిలోసై)

ఉ॥ ప్రసారము I

6-45 మంగళగానం
6-50 భక్తిగీతాలు
7-00 మద్రాస్ వలె
7-10 కార్యక్రమ వివరణ
7-15 తమిళమున వార్తలు
7-30 మద్రాస్ వలె
7-35 ఎమ్. కె. కమలకుమారి
7-55 స్థానిక ప్రకటనలు (ఆంగ్లం)
8-00 ఆంగ్లమున వార్తలు
8-15* ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II

12-00* కార్మికులకు
12-30* ప్రసార సమాప్తి

ప్రసారము III

1-00* కదంబం†
1-40 హిందీలో వార్తలు
1-50 వాద్యసంగీతం†
2-00 తమిళమున వార్తలు
2-10 జె.ఎమ్. అబ్దుల్‌గని: సితార్
2-40 పొన్నొళిర భారతం ఫీచర్ స్కెచ్
2-45* వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము IV

4-45* వివిధభారతి
5-45 సంగీతపాఠం
6-00 స్థానికప్రకటనలు
6-05 ప్రాంతీయ వార్తలు
6-20 గ్రామస్థులకు
7-15 తమిళమున వార్తలు
7-30 మద్రాస్ వలె
8-55 Topic for the day
9-00 ఆంగ్లమున వార్తలు
9-15 ఢిల్లీనుండి రిలే
9-30 మద్రాస్ వలె
11-00* ప్రసార సమాప్తి

మద్రాస్-సి

193.5 మీ (1550 కిలోసై)
వివిధభారతి (రిలే)

[వివరాలు 52వ పేజీలో]

*షార్ట్ వేవ్ పైగూడ వినవచ్చును
**211.3 మీటర్లపై మాత్రం

మంగళవారం జనవరి 1

హైదరాబాద్-ఎ

ఉ॥ ప్రసారము I

406.4 మీ (740 కిలోసై)

6-20* సుప్రభాత్
(విజయవాడనుండి రిలే)

6-35 కార్యక్రమవివరము

6-45 భక్తిరంజని
(విజయవాడనుండి రిలే)

7-00 తెలుగులో వార్తలు

7-15 నేటి విశేషం

7-20 సంగీతశిక్షణ

7-30 డి. శంకరాబాయ్: ఖయాల్

7-45 సుగం సంగీత్:
మంగళా కోత్‌దార్

8-00 ఆంగ్లమున వార్తలు

8-15 హిందీలో వార్తలు

8-30 విజయవాడవలె

9-00 News Commentary

9-05* ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II

12-30* కార్మికుల కార్యక్రమం
పారిశ్రామిక కార్మికుల బాధలు
ప్రసంగం
పి. వీరమల్లయ్య
గింతలు-విశేషాలు
వివిధిత†

1-00 సుగమ్ సంగీత్:
ఆబీద్ హుస్సేన్ ముస్లి

1-15 డి. శంకరాబాయ్: ఖయాల్

1-30 ఆర్. జానకీదేవి

1-50 తెలుగులో వార్తలు

2-00 హైదరాబాద్ బి వలె

2-10 ఉర్దూలో వార్తలు

2-20 హైదరాబాద్ బి వలె

2-30* ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము III

6-00* స్థానిక ప్రకటనలు

6-05 ప్రాంతీయవార్తలు

6-20 సుగమ్ సంగీత్

6-30 నగరవాణి
మార్గసంధి నాటిక
రచన: గోరాశాస్త్రి

7-00 తెలుగులో వార్తలు

7-15 కన్నడ శ్రోతలకు

7-30 ఉర్దూలో వార్తలు

7-45 రేడియో వార్తావాహిని

8-00 ప్రసంగము (ఉర్దూ)

8-10 విరామ సంగీతం

8-15 హైదరాబాద్ బి వలె

8-55 Topic for the day

9-00 ఆంగ్లమున వార్తలు

9-15 ఢిల్లీనుండి రిలే

9-30 సంగీత కచేరీ
(బొంబాయినుండి రిలే)

11-00* వాతావరణ సూచన,
ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి

ఉ॥ ప్రసారము I

89·42 మీ (3355 కిలోసై)

6-30* హైదరాబాద్ ఎ వలె

7-45 ప్రసార సమాప్తి

ప్రసారము I (తరువాయి)

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె

9-05* ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II

42·02 మీ (7140 కిలోసై)

12-30* హైదరాబాద్ ఎ వలె

2-00 వాతావరణ సూచన,
ఆర్. జానకీదేవి

2-30* ప్రసార సమాప్తి

విజయవాడ

357·1 (మీ 840 కిలోసై)

ఉ॥ ప్రసారము I

6-30* ఉదయం

6-35 ప్రసార తరంగిణి

6-45 భక్తిరంజని:
స్వాతి తిరునాళ్ కృతులు
ఎస్. సి. వి. జగన్నాథాచార్యులు
ఎ. వి. ఎస్. కృష్ణారావు
ఎస్. వి. గోవిందాచారి

7-00 తెలుగులో వార్తలు

7-15 నేటి విశేషం

7-20 సంగీతశిక్షణ

7-30 గాత్ర సంగీతము

8-00 ఆంగ్లమున వార్తలు

8-15 హిందీలో వార్తలు

8-30 వయొలిన్

9-00 News Commentary

9-05 ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II

12-30* కార్మికుల కార్యక్రమం
(హైదరాబాద్ నుండి రిలే)

1-00 పేరంటం
స్త్రీల కార్యక్రమము
వనిత
శరత్ బెంగాలీనవలకు రేడియో
అనువరణ: అమరేంద్ర
పాల్గొనువారు:
వి. రామచంద్రరావ్
సి హెచ్. వాణి

1-30 గాత్రసంగీతము

1-50 తెలుగులో వార్తలు

2-00 వాతావరణ సూచన,
ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము III

6-00* స్థానిక ప్రకటనలు

6-05 ప్రాంతీయవార్తలు

6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి
గోష్ఠి వార్తాదర్శిని
ప్రశ్నోత్తరవేదిక
విజ్ఞయవివేదిక
వరిచేలలో ప్రత్తి.
వేరుసెనగ పండించేవిధానము
ప్రసంగం
ప్రకటనలు, ధరలు, వాతావరణము

7-00 తెలుగులో వార్తలు

7-15 గ్రామస్థులకార్యక్రమం
ఫిల్మ్ గీతము†
విశేషాలేమిటి?
చేయంగల విన్నపములు

7-30 సంగీతోత్సవం
(మద్రాస్ నుండి రిలే)

8-00 పాంచజన్యం
సీరియల్ రూపకం

8-30 సంగీతోత్సవం
(మద్రాస్ నుండి రిలే)

8-55 Topic for the day

9-00 ఆంగ్లమున వార్తలు

9-15 రూపకము (ఆంగ్లం)
(ఢిల్లీనుండి రిలే)

9-30 సంగీతోత్సవం
(మద్రాస్ నుండి రిలే)

11-00* వాతావరణ సూచన,
ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము III

60·12 మీ (4990 కిలోసై)

6-00* హైదరాబాద్ ఎ వలె

6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి

7-00 తెలుగులో వార్తలు

7-15 గ్రామస్థుల కార్యక్రమం

7-30 సంగీతోత్సవం
(మద్రాస్ నుండి రిలే)

8-55 హైదరాబాద్ ఎ వలె

9-00 ఆంగ్లమున వార్తలు

9-15 ప్రకటించవలెను

9-30 విజయవాడవలె

10-10 సంగీతోత్సవం
(మద్రాస్ నుండి రిలే)

11-00* వాతావరణ సూచన,
ప్రసార సమాప్తి

* సమయసూచన † గ్రామఫోన్ రికార్డు ‡ స్టూడియో రికార్డింగ్

బుధవారం జనవరి ౨

శక 1884 పుష్య 12

మద్రాస్-ఎ

ఉ॥ ప్రసారము I

416.7 మీ (720 కిలోసై)

6-45 మంగళగానం
6-50 తుదిప్పాడల్‌గళ్
7-00 అరుళ్ వాక్కు: మతగ్రంథ పఠనం
7-05 వాద్య సంగీతం: వేణువు, క్లారినెట్
7-10 నేటి కార్యక్రమ వివరణ, వాతావరణ సూచన (తమిళం)
7-15 తమిళమున వార్తలు
7-30* తెయిది కురిప్పుగళ్
7-35 చెంబై వైద్యనాథ భాగవతర్
8-00 మధుర గీతం †
8-15 ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II

416.7 మీ (720 కిలోసై)

1-00* పెణ్ణులగం (తిరుచ్చినుండి రిలే)
1-30 గానమంజరి †
1-40 హిందీలో వార్తలు
1-50 వాతావరణ సూచన. గీతమంజరి †
2-00 తమిళమున వార్తలు
2-10 ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము III

416.7 మీ (720 కిలోసై)

5-30* సంగీతోత్సవం మద్రాస్ నగరంలో జరిగిన సంగీత కచేరీలను ది కొన్ని ఘట్టాలు
6-00 విరామ సంగీతము
6-05 ప్రాంతీయ శెయిదిగళ్
6-20 గ్రామస్థులకు (తమిళము) (7-00 నుండి 7-15 వరకు షార్ట్‌వేవ్‌పైగూడా)
7-15 తమిళమున వార్తలు
7-30* వార్తా సమీక్ష (తమిళము)
7-45 సంగీతోత్సవం
8-00 ఎనదనాలుం కాప్పోం
8-10 సంగీతోత్సవం
9-00 భక్తి పాటలు: మహారాజపురం సంతానం
9-30 సంగీతోత్సవం
11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

మద్రాస్-బి

ఉ॥ ప్రసారము I

211.3 మీ (1420 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై)

6-45 మద్రాస్ ఎ నలె
7-00 తెలుగులో వార్తలు**
7-05 వాద్యగోష్ఠి
7-30 మద్రాస్ ఎ నలె
7-35 మణి తిరునాడు రూపకం (తమిళము)
7-50 దేశభక్తి పాటలు
8-00 ఆంగ్లమున వార్తలు
8-10 ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II

211.3 మీ (1420 కిలోసై)
49.30 మీ (6085 కిలోసై)

12-00* కార్మికుల కార్యక్రమము (తమిళము)
12-30 ప్రసార సమాప్తి

ప్రసారము II (తరువాయి)

1-00* కదంబం †
1-30 ఆంగ్లమున వార్తలు
1-40 గీతమంజరి †
1-50 తెలుగులో వార్తలు**
2-00 మధుర గీతము †
2-10 ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము III

211.3 మీ (1420 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై)

5-30* పాశ్చాత్య సంగీతము †
6-00 ఆంగ్లమున వార్తలు
6-05 మద్రాస్ ఎ నలె
6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లము)
6-30 కార్యక్రమ వివరణ(తమిళం)
6-35 సంగీతోత్సవం
7-00 తెలుగులో వార్తలు**
7-15 బృందగానం †
7-30 సంగీతమాల †
7-45 జయం మనదే** ప్రసంగం (తెలుగు)
7-50 సంగీతోత్సవం
8-55 Topic for the day
9-00 ఆంగ్లమున వార్తలు
9-15 India and the Dragon feature

బెంగుళూర్

ఉ॥ ప్రసారము I

491.8 మీ (610 కిలోసై)

6-30* సుప్రభాత కార్యక్రమ వివరణ,
6-45 వార్తావివరణె
6-50 మేళగాన
7-00 రాష్ట్రవందన
7-15 ఎ. ఎస్. వీల: వీణ
7-45 కన్నడములో వార్తలు
8-00 ఆంగ్లములో వార్తలు
8-15 జయఘోష్: దేశభక్తి పాటలు
8-30* ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II

12-00* కార్మికుల కార్యక్రమము
12-30 టి. కె. రామచంద్రన్
1-10 కన్నడములో వార్తలు
1-20 హెచ్. ఆర్. లీలావతి
1-30 ఆంగ్లములో వార్తలు
1-40 హిందీలో వార్తలు
1-50 గానవైవిధ్య †
2-00* వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

ప్రసారము III

3-00* ఉన్నత పాఠశాలలకు
3-30* ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము IV

6-00 ఆంగ్లములో వార్తలు
6-05 ప్రాంతీయ వార్తలు, వాతావరణ సూచన (ఆంగ్లం)
6-10 ఎ. ఎస్. ప్రసన్నకుమారి
6-35 ప్రదేశ సమాచార
6-45 గ్రామస్థులకు
7-45 కన్నడములో వార్తలు
8-00 సాహిత్య సాంస్కృతిక కార్యక్రమం (ఉర్దూ)

9-30 Patel Memorial Lectures (relay from Delhi)
9-45 మద్రాస్ ఎ నలె
10-00 పాశ్చాత్య సంగీతము† **
11-00 ప్రసార సమాప్తి

మద్రాస్-సి

193.5 మీ (1550 కిలోసై)

వివిధభారతి (రిలే)

(వివరాలు 52-వ పేజీలో)

(వివరాలు 52-వ పేజీలో)

*షార్ట్‌వేవ్‌పై గూడ వినవచ్చును

**211.3 మీటర్లపై మాత్రమే

8-30 A Nation Prepares feature
8-40 రుక్మిణీ పుష్పవనం
8-55 Topic for the day
9-00 ఆంగ్లములో వార్తలు
9-15 సమాచార దర్శన
9-30 ఢిల్లీనుండి రిలే
9-45 మద్రాస్ నలె
10-35 మద్రాస్ నలె
11-00* వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

తిరుచ్చి

319.1 మీ (940 కిలోసై)

ఉ॥ ప్రసారము I

6-40 ఢిల్లీనుండి రిలే
6-45 మంగళగానం
6-50 భక్తి గీతాలు
7-00 మద్రాస్ నలె
7-10 కార్యక్రమ వివరణ
7-15 తమిళములో వార్తలు
7-30 మద్రాస్ నలె
7-35 ఇశైక్కోవై: వీణ
7-55 స్థానిక ప్రకటనలు, (ఆంగ్లం)
8-00 ఆంగ్లములో వార్తలు
8-15* ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II

12-00* కార్మికులకు
12-30 మాధ్యమిక పాఠశాలలకు
1-00 పెణ్ణులగం (తమిళం)
1-30 వాద్య సంగీతం†
1-40 హిందీలో వార్తలు
1-50 మెల్లిశై
2-00 తమిళములో వార్తలు
2-10 విరామ సంగీతం†
2-15 ఇశైక్కోవై: ఎస్. సుబ్రహ్మణ్యం
2-40 జయ భేరిగై
2-45* వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము III

4-45* వివిధభారతి
5-45 సంగీత పాఠము
6-00 స్థానిక ప్రకటనలు
6-05 ప్రాంతీయ వార్తలు
6-20 గ్రామస్థులకు
7-15 తమిళములో వార్తలు
7-30 మద్రాస్ నలె
8-30 ఢిల్లీనుండి రిలే
8-45 చిత్రగానం†
8-55 Topic for the day
9-00 ఆంగ్లములో వార్తలు
9-15 ఢిల్లీనుండి రిలే
9-30 మద్రాస్ నలె
11-00* ప్రసార సమాప్తి

బుధవారం జనవరి 2

హైదరాబాద్-ఎ

ఉ॥ ప్రసారము I

405.4 మీ (740 కిలోసై)

6-30* సుప్రభాత్ (విజయవాడనుండి రిలే)

6-35 కార్యక్రమ వివరణ

6-45 భక్తిరంజని

7-00 తెలుగులో వార్తలు

7-15 నేటివిశేషం

7-20 సంగీతశిక్షణ

7-30 హిందూస్థానీ సంగీతశిక్షణ: రాగ్‌పూర్వి కల్యాణి

